# పత్రిక ప్రకటన

రంపచోడవరం/డిశంబరు 18: రంపచోడవరం, ఏజన్సీలోని ప్రభుత్వ పధకాలు నిరుపేదలకు అందేవిధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రంపచోడవరం ఐటిడిఏ ప్రోజెక్టు అధికారి నిషాంత్ కుమార్ పేర్కొన్నారు.

బుధవారం స్థానిక ఐటిడిఏ సమావేశపు హాలులో ఉపాధిహామీ పధకం వాటర్ షెడ్ పధకం, వెలుగు, జిసిసి, యంపిడిఓ'లు ఏడుమండలాలకు సంబందించిన అధికారులతో వీడియోకాన్ఫరెన్సు ప్రోజెక్టు అధికారి నిర్వహించారు. ఈసందర్బంగా ప్రోజెక్టు అధికారి ముందుగా అన్ని మండలాలకు సంబందించిన ఉపాధిహామీ పధకం ఏపిఓలు తమపరిధిలో ఉపాధిహామీ పధకం ద్వారా ఎన్ని పనులు ప్రారంబించినది, ఇంకా ఎన్నిపనులు పెండింగులో ఉన్నవి ఆరాతీశారు. అదేవిధంగా పనులు చేసిన వారికి కూలి డబ్బులు పోస్టాఫీల్లో ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని ఉపాధిహామీకి సంబందించిన డబ్బులు పోస్టాఫీసు ద్వారానే చెల్లించాలని ఆధేశించారు. ఏడు మండలాల్లోని ఏఏ మండలాల్లో జాబ్ కార్డులు ఎన్ని ఉన్నవి ఆరాతీసారు. గ్రామాలలో ఉపాధి పనులు చేసేందుకు గ్రామలలోని ప్రజలకు అవగాహణ కల్పించాలన్నారు. ప్రారంబించిన పనులు సకాలంలో పూర్తిచేయాలన్నారు. ఉపాధిహామీ పధకం పనులపై సంబందిత అధికారులను పనులు సకాలంలో పూర్తయ్యే విధంగా దృష్టిపెట్టాలని అన్నారు. వైయస్సార్ రూరల్ గృహపధకం ద్వారా ఏఏ మండలాలకు ఎన్నిగృహాలు మంజూరైనవి వాటి పురోగతి అడిగి తెలుసుకున్నారు. ఏడుమండలాల్లో గ్రామసచివాలయాలు ఎన్ని భవనాలు మంజూరైనవి తెలుసుకున్నారు. గ్రామసచివాలయాల్లో కొత్తగా నియమితులైన ఉద్యోగులకు సి.ఎఫ్.యం.ఎస్.ద్వారా సకాలంలో జీతభత్యాలు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని ఏడుమండలాలకు సంబందించిన యమ్.పి.డి.ఓ లను ప్రోజెక్టు అధికారి అదేశించారు. ఏజన్సీలోని జిసిసి తెల్లరేషన్ కార్డు, అంత్యోదయ కార్డులు ఎన్ని ఉన్నవి, ప్రతీనెలా లబ్దిదారులకు ఏఏ నిత్యవసర వస్తువులు సరఫరాచేయుచున్నది ప్రాజెక్టు అధికారి సంబందిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిసిసి అభివృద్ది పదకంలో నడిపించేందుకు అన్నిచర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిసిసి ఆర్ధికంగా అభివృద్ది చెందిన ఎడల, డిఆర్.డిపోలలో మరుగుదొడ్లు ఏర్పాటుచేసేందుకు ప్రతిపాధనలు చేయడం జరుగుతుందని. జిసిసి ద్వారా జీడిపిక్కలు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేయాలని జిసిసి ఉత్పత్తులు మైదాన ప్రాంతంలో కూడా ఈ ఉత్పత్తుల గురించి తెలియజేయాలన్నారు. ఆరోగ్యశ్రీ కార్డులు ఏజన్సీలో ఎన్ని ఉన్నవి, విధ్యాదీవెన వసతి పధకం ద్వారా ఎంత మంది లబ్దిపొందుచున్నారు ఆరాతీసారు. వెలుగు సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుచేయడం జరిగిందని ఏజన్సీ ఏడుమండలాల్లో ఎన్నిఎకరాలు వరిసాగుచేసింది ప్రభుత్వం

ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు ఎన్ని క్వింటాలు ధాన్యం తీసుకువచ్చింది సంబందిత అధికారులను ఆరాతీసారు. రైతులు పండించిన ధాన్యంను ముందుగా ధాన్యం కొనుగోలు కేంద్రానికి ధాన్యం కొంత మచ్చుకు తీసుకురావాలని ఈ కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చే ధాన్యం తప్పలు, మట్టితో తీసుకువస్తే మనకు చెడ్డపేరు వస్తుందని ఆయన అన్నారు. వెలుగుద్వారా ఏజన్సీలోని 120 గ్రామపంచాయితీలలో ఎన్ని మహిళా సంఘాలు ఉన్నవి, ఎంతెంత ఋణాలు తీసుకున్నది, తీసుకున్న ఋణాలు సకాలంలో చెల్లించుచున్నది లేనిది గ్రేడింగులద్వారా అప్లోడ్ చేయాలని సంబందిత అదికారులను ప్రోజెక్టు అధికారి ఆదేశించారు. వైయస్సార్ పెళ్లికానుక ఏడు మండలాల్లో కొన్ని ధరఖాస్తులు రావడం జరిగిందని ఎవరైనా గిరిజనులు పెళ్లి చేసుకున్న వారు కొత్తగా ధరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించడం జరిగిందని ప్రోజెక్టు అధికారి అన్నారు. (పివిటిజీ) కొండరెడ్లకు సంబందించిన సర్వే తప్పుల లేకుండా సర్వే చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ఏజన్సీలోని మండల మహిళా సంఘాలు, గ్రామ మహిళా సంఘాలు సమావేశమైనపుడు ఆశావర్కర్లు కూడా మీటింగులకు హాజరు కావాలన్నారు. ఏజన్సీ ఏడుమండలాల్లో గిరిజన రైతులు వ్యవసాయం చేసుకునే విధంగా వివిధ గ్రామాలలోని గిరిజన రైతులకు సాగునీరు అందించే విధంగా వాటర్ షెడ్ పథకం ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఈ వాటర్ షెడ్లు ఎక్కడెక్కడ ఏర్పాటుచేసింది వాటి పురోగతి సంబందిత అధికారులకు ప్రోజక్టు అధికారి అడిగితెలుసుకున్నారు. నవశకం పథకంనకు సంబందించిన పనులు సకాలంలో పూర్తిచేయాలన్నారు. ఏజన్సీలోని ఏడు మండలాలకు మలేరియా నిర్మూలించేందుకు ఒక్కొక్క మండలానికి 3స్మోక్ మిషన్లు ఇవ్వడం జరిగిందని ఈ మిషన్ల ద్వారా ప్రతీ గ్రామంలో వారానికి 2, 3రోజులు మలేరియాకు సంబందించిన పొగ వీదులలో చేయించాలని సంబందిత అధికారులను ఆదేశించారు.

ఈసమావేశంలో రంపచోడవరం ఐటిడిఏ ఏపిఓ జనరల్ పివియస్ నాయుడు, ఉపాధిహామీ పథకం ఏపిడిలు సాయిబాబా కోటేశ్వరరావు, వాటర్ షెడ్ ఏపిడి, లక్ష్మయ్యబాబు, జిసిసి డియం యం.జగన్నాదరెడ్డి, వెలుగు ఏపిడి వై.సత్యంనాయుడు, జిసిసి మేనేజరు రాజు, కరెంటు ఏడిఈ పి.మధునాగయ్య, రంపచోడవరం యంపిడిఓ ఏ.లక్ష్మీరెడ్డి, ఏడుమండలాలకు సంబందించిన యంపిడిఓలు, వెలుగు ఏపియంలు, వాటర్ షెడ్ ఏఈలు తదితరులు పాల్గొన్నారు.